విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 13, ఆగష్టు-2024 4 పేజీలు

విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు ఇస్తాం : నాగార్జున సాగర్

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరు పంచాయతీ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు విచారణ జరపడం జరిగిందని నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగార్జునసాగర్ తెలిపారు. ముత్తుకూరు పంచాయతీలో జరిగిన అవకతకులపై స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి, స్థానిక టిడిపి నాయకులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు విచారణ జరిపించాలని అర్జీ సమర్పించడం జరిగింది. దీంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో విచారణలో భాగంగా వివిధ రికార్డులను పరిశీలించడం జరిగింది. అలాగే స్థానిక సర్పంచ్ బూదురు లక్ష్మీ తో కూడా ఆయన మాట్లాడారు. పంచాయతీలో ఉన్న ఓనర్ స్థాయి ఉద్యోగులందరినీ కూడా ఆయన విచారించడం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లా డుతూ పంచాయతీలను బలోపేతం చేసేందుకై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో

2

సోమశిల, కండలేరు ప్రాజక్టులలో జలకళ



విశాలాంధ్ర-అనంతసాగరం : ఉమ్మడి నెల్లూరుజిల్లా పాలిట సోమశిల, కండలేరు జలాశయాలు వరప్రదాయనిగా ఉన్నాయి . పంటలు లేక పచ్చనిపొలాలు బీడుబారుతున్న సమయంలో పెన్నమ్మ ఒడికి కృష్ణమ్మ చేరుకోవడంతో ఉమ్మడి నెల్లూరుజిల్లా రైతాంగానికి ఊరట కలిగింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం నిన్నుకుండల మారి తెలుగు గంగ ద్వారా సోమశిల జాలాసయానికి నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో సోమశిల నీటిమట్టం సోమవారం సాయంత్రానికి 18.013 టీఎంసీల నీరు చేరడం, రానున్న కొద్దీ రోజుల్లో సోమశిల ప్రాజెక్టుకు వస్తున్న వరద నీరు సామార్థ్యం ఇంకా పెరిగే అవకాశం ఉందని జలాశయ అధికారులు తెలిపారు. సోమశిల జలాశయంలో నీటి నిల్వలు పెంచుకునే యోచనలో అధికారులు ఉన్నప్పటికీ, తుంగ భద్ర ప్రాజెక్టు 19వ క్రష్ గేటు వరద తాకిడికి కొట్టుకుపోవడంతో వరదనీటితో తుంగభద్ర ప్రాజెక్టు నుండి నీరు దిగువున ప్రవహి స్తుండడంతో శ్రీశైలం,నాగార్జునసాగర్ పులిచింతల, ప్రకాశం బ్యారేజీలు నిండుకుండలా మారడం, తుంగభద్ర జలాశయ ఘట నను తలచుకుని సోమశిల జలాశయ క్రష్ గేట్లు మరమ్మత్తులకు లోనై ఉండడంతో వరద నీటి ప్రవాహాన్ని తట్టుకునే పరిస్థితులపై అధికారులు అప్రమత్తమతున్నారు. గత ప్రభుత్వం సోమశిల జలాశయ భద్రతపై ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం, వరద నీటితో జలాశయం నిండికుండలా మారుతున్న నేపథ్యంలో ఉమ్మడిజిల్లా రైతాంగం ఒక వైపు ఆనందం మరోవైపు జలాశయ స్థితిగతులపై భయంతో డోలయమానంలో ఉన్నారు.

ఎస్ఈ బి.వెంకట రమణారెడ్డిని వివరణ కోరగా...

అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్టులోని 11, 12 క్రష్ గేట్ల మరమ్మతులకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ బసిరెడ్డి వెంకటరమణారెడ్డి సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలకు అందిన వెంటనే టెండర్లు పిలిచి క్రస్ట్ గేట్ల మరమ్మతులు చేపడతామని తెలిపారు. క్రష్ గేట్లకు ప్రాజెక్ట్ సిబ్బంది గ్రీస్ తదితర మరమ్మత్తులు చేపడుతున్నారని, జలాశయంలో వరద నీరు చేరినప్పటికీ ఎలాంటి సమస్యలు రావని, ప్రాజెక్ట్ భద్రతపై భయపడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

ఉప రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్కర్ జిల్లాపర్యటనకు ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 17న భారత ఉపరాష్ట్రపతి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా సోమవారంకలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సంబంధిత శాఖల అధికారులతోజిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి పర్యటన కార్యక్రమంను ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఉపరాష్ట్రపతి కార్యాలయ కార్యదర్శి ఆమోదం పొందిన కార్యక్రమం మేరకుఎక్కడా ఎటువంటి మార్పులకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటుకుఅవసరమైతే పక్క జిల్లాల నుండి సిబ్బందిని పిలిపించాలన్నారు. పోలీస్ కవాతు మైదానంలో మూడు హెలిప్యాడ్ లను సిద్ధం చేయాలన్నారు. కాన్వాయ్‌లోని వాహనాలు పూర్తి కండిషన్ లోఉండేవిధంగా, అదేవిధంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఉంచాలన్నారు. పోలీస్ కవాతు మైదానం నుండి ఉప రాష్ట్రపతికాన్వాయ్బయలుదేరి వెంకటాచలం మండలంలోని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో కార్యక్రమం ముగించుకుని తిరిగి పోలీస్ కవాతు మైదానంచేరేంత వరకు వివిధ శాఖల ఆనంద్ సౌజన్య, డిఆర్ఓ లవన్న జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున నీటి ప్రాజెక్టులు ..మిడతల రమేష్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు ప్రమాదం అంచున ఉన్నాయని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నెల్లూరులోని తెలుగు గంగ కార్యాలయం వద్ద సాగునీటి ప్రాజెక్టుల ప్రమాదకర పరిస్థితి పై ఆయన ఆందోళన నిర్వహించారు. అనంతరం తెలుగు గంగ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకు పోవడంతో 700 కోట్ల మేర నీటి నష్టం జరిగిందన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణ లేనందున ఈ దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలో మెయింటెనెన్స్ విస్మరించినందున అవి ప్రమాదకర స్థితిలోనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికీ పలు ప్రాజెక్టులలో స్టాప్ లాక్ గేట్లు లేవు. అత్యవసర సమయంలో గ్యానెట్రి క్రేన్ పనిచేయదని అన్నారు. నెల్లూరు జిల్లాలోని కండలేరు డ్యాము, సోమశిల డ్యాముల గేట్లు నియంత్రణలో లేవని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి ..సాధారణ మరమ్మత్తులకు నోచుకోని కారణంగా ఒక్కొక్క డ్యామ్ లో గేట్లు కొట్టుకుపోవడం జరుగుతోందని తెలిపారు. నాగార్జునసాగర్ లో కుడి కాలువ 9వ నెంబర్ గేట్ కొట్టుకుపోవడం, పులిచింతల ప్రాజెక్టు లిగేటు కొట్టుకుపోవడం, అన్నమయ్య లిడ్యాం కొట్టుకోపోవడం లాంటి దురదృష్టకర సంఘటనలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల్లో మెయింటెనెన్స్ కోసం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వాలకి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతోందని విమర్శించారు. శ్రీశైలం డ్యామ్‌లో కూడా డౌన్ స్టీమ్‌లో పెద్ద గుంత ఏర్పడిందని 15 ఏళ్ల క్రితమే నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు నివేదిక ఇచ్చారని

2

విద్య కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడాలి - మాజీ ఏఐఎస్ఎఫ్ నేత దయాశంకర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెల్లూరునగరంలోని సంతపేటవద్దగల ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద నెల్లూరు నగరసమితి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ,కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు విశాలాంధ్రబ్యూరో దయాశంకర్ ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్లోని బెనారస్ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది.భారతదేశ సంపూర్ణ స్వాతంత్రంకోసం ఏర్పడినటువంటిఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. స్వాతంత్రం నా జన్మ హక్కు అని నినాదాన్ని ఇచ్చిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన తెలిపారు.కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వంవచ్చిన తర్వాత నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్య కాషాయకరణకు తెరలేపారని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యార్థులకుశాస్త్రీయ విద్యా విధానంపట్లఅవగాహనపెంచేందుకుచర్యలుతీసుకోవలసినటువంటిప్రభుత్వాలే విద్యార్థులకు చరిత్రను వక్రీకరించి చెప్పే ప్రయత్నాలుచేస్తుంది. ఇప్పటికే పేదవిద్యార్థులకు కార్పొరేట్ విద్య అందని ద్రాక్ష లాగా మారిందని,అంగడిలోసరుకు లాగావిద్యనుఅమ్ముకుంటున్నారనిదయశంకర్అన్నారు.మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వాటంబేటీనాగేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యా శాఖకు అన్యాయం చేసిందని ఆయన తెలిపారు. గతఆర్థిక సంవత్సరంవిద్యకు కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగాఈఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను కేటాయించిందని ఆయన మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల్లోని ప్రొఫెసర్, పోస్టులు భర్తీ చేయకపోగా, విశ్వవిద్యాలయాన్ని రాజకీయాల లబ్ధికోసం వాడుకుంటున్నారని ఆయన తెలిపారు.నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్,

ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు శివం వర్మ నాయకులు అబ్దుల్, అక్షయ్, జహనవ్, జీవన్,సాయి, పెంచలప్రసాద్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు ఇస్తాం : నాగార్జున సాగర్

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు, పంచాయతీలకు ఆర్థిక వనరుల సమకూరుందుకై పంచాయతీ స్థలాలలో కట్టడాలు కూడా నిర్మించుకుని నెలనెలా వాటి వల్ల వచ్చే బాడుగలను సైతం పంచాయితీ అభివృద్ధికి లో భాగంగా చేసుకోవచ్చున్నారు. అలాగే సి ఎస్ ఆర్ నిధులను ప్రాజెక్టుల యాజమాన్యాలు స్థానికంగా ఖర్చు చేసే విధంగా జిల్లా కలెక్టర్ తో కూడా చర్చించమని డిపిఓ సుస్మితను కోరారు. అలాగే మేజర్ పంచాయతీలలో ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకొని రోజువారీ అద్దె ప్రామాణికంగా కూడా సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన సూచించారు. అనంతరం ఈ విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ అందజేయడం జరుగుతుందని అప్పటివరకు విచారణను బయటకు చెప్పడం అధికారికంగా ప్రకటించడం చేయలేమని ఆయన విలేకరులకు తెలిపారు.

ప్రమాదపుటంచున నీటి ప్రాజెక్టులు ..మిడతల రమేష్

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేశారు. దానిపై ఇంతవరకు అధ్యయనం కూడా చేయలేదని ఆయన పేర్కొన్నారు. సోమశిల డ్యామ్ డౌన్ స్ట్రీమ్ లో దెబ్బతిన్న అఫ్రాన్ డ్యామ్ గేట్లు పట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కండలేరు డ్యామ్ గేట్లు మొరాయిస్తున్నాయని, కండలేరు డ్యామ్ మట్టి కట్టపై విచ్చలవిడిగా లిచెట్లు పెరిగి మట్టి కట్టను ప్రమాదకర స్థితికి తెస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో రోప్స్ చైన్ లింకులు ప్రతి సీజన్లో మారుస్తూ ఉండాలి. గేట్లకు తరచూ గ్రీజ్ పెడుతూ ఉండాలి. వీటికి నిధులు లేక అధికారులు మనమత్తులు చేయలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు పాలకులు నిర్లక్ష్యం వలన లక్షల కోట్ల రూపాయలు చేసే జలాశయాలు ప్రమాదకర స్థితిలోకి వెళ్లి దెబ్బతింటున్నాయని వివరించారు. లక్షల కోట్ల సంపద సృష్టించే ఉన్న డ్యాములు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోయి 65 టీఎంసీలు కడలి పాలు అవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలోని అన్ని డ్యాములకు సాధారణ మెయింటెనెన్స్ కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హిందువులపై దాడులను ఆపాలని హిందుత్వ సంఘాల ర్యాలీ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హత్యలు, హత్యా చారాలను, దాడులను తక్షణమే ఆపాలని హిందుత్వ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలో సోమవారం స్థానిక పి ఆర్ సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ, ఏసీ సెంటర్ మీదుగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందుత్వ సంఘాల నాయకులు భయ్యా వాసు, శేషు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువుల పై సామూహిక అత్యాచారాలు చేస్తూ, హత్యలు చేస్తూ తలకిందులుగా దారాలు కట్టి వేలాడదీస్తుండడం ఎంతో బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కరోనా సమయంలో హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కడ ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అయినప్పటికీ ప్రస్తుతం బంగ్లాదేశ్ లో హరే రామ హరే కృష్ణ దేవాలయాలు, హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. హిందువుల పై దాడులు ఆపేలా తక్షణమే ఐక్యరాజ్య సమితి చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందుత్వ సంఘ నాయకులు కాకు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు బుక్స్,నోట్ బుక్స్ పంపిణి

విశాలాంధ్ర-రాపూరు:పట్టణంలోని సి వి కే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కు ఉచితముగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగుల లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ నా యక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పా ర్టీ మండల అధ్యక్షులు దందోలు వెం కటేశ్వర్లు రెడ్డి మండల నాయకులు నల్లవడ్ల వేంకట రమణారెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనా రిటి ఉపాధ్యాక్షులు,రాపూరు మేజర్ పంచాయతీ మాజీ వైస్ సర్పంచ్ షేక్ ముక్తార్,టిడిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం,రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, రాపూరు టిడిపి పట్టణా అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు, మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొండాపురం కస్తూరి, చింతగుంట రాజా, భూపతి జయరామయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కారానికి నాలుగు అర్జీలు

విశాలాంధ్ర- అనంతసాగరం : అనంతసాగరం మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి నాలుగు అర్జీలు స్వీకరించినట్లు తహసిల్దార్ కే వీర వసంతరావు పేర్కొన్నారు. ప్రజాపిర్యాదుల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గిరీష్ పాల్గొన్నారు.

జిల్లా విద్యా, వైజ్ఞానిక మహాసభలకు సయ్యద్ ఆరీఫా కు ఆహ్వానం

విశాలాంధ్ర-రాపూరు:ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా వి ద్యా ,వైజ్ఞానిక మహాసభలకు రాపూరు స్థానికు రాలు,ఉపాధ్యాయిని, రాపూరు మేజర్ పంచాయతీ 7 వ వార్డు సభ్యురాలు,అల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనా రటీ, యునై టెడ్ ఫోరం జిల్లా అధ్య క్షురాలు సయ్యద్ ఆరీఫా ను ఏపి టి ఎఫ్ అహ్వానంతో సభకు ఆహ్వానించింది.

ప్రజా ఫిర్యాదులకు చట్టపరంగా న్యాయం :ఎస్పీ జి.కృష్ణ కాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 98 ప్రజాఫిర్యాదులువేదిక ద్వారాస్వీకరించడం జరిగింది.ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహిం చారు.చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన యస్పిజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా యస్పిమాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీఇచ్చారు. కార్య

క్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య , టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో సికింద్రాబాద్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : 30 సంవత్సరాల మాదిగల వాంఛను సాకారం చేసి విజయం సాధించి మాదిగ బిడ్డలకు బంగారు భవిషత్‌కు బాటలు వేసిన మంద కృష్ణమాదిగ అన్న ఢిల్లీ ఈనెల 13వ తేదిన ఢిల్లీ నుండి సికింద్రాబాద్ వస్తున్న మంద కృష్ణమాదిగ అన్న కి ఘన స్వాగతం పలకడానికి ఈ సందర్భంగా జరిగే విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయడం కోసం ఘట్ కేసరి మండలం అ ముఖ్యులతో మాట్లాడిన మేడ్చల్ ఇన్చార్జి ఏపీ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ మాదిగ. పాల్గొన్న మండల, వివిధ గ్రామాల నాయకులు. పాల్గొన్నారు.

సమస్యలపై పురపాలక సంఘానికి ఐదు అర్జీలు

విశాలాంధ్ర-కందుకూర్ రూరల్ : పురపాలక సంఘం ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమానికి ఆరు అర్జీలు వచ్చినట్లు సోమవారం మున్సిపల్ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి తెలిపారు. పారిశుద్యానికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే 9177700267. నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కారానికి రెండు అర్జీలు

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి రెండు అర్జీలు స్వీకరించినట్లు తహసిల్దార్ ఎం సుభద్ర తెలిపారు. భూ సమస్య పరిష్కారానికై రెండు అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు ప్రజాపిర్యాదుల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

13న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి :బొర్రా వెంగళరావు మాదిగ

విశాలాంధ్ర - కలిగిరి : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన చరిత్రత్మకమైన తీర్పు న్యాయాన్ని బతికించిందని కలిగిరి మండల అధ్యక్షులు బొర్రా వెంగలరావు మాదిగ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ఆగస్టు 13న చలో హైదరాబాద్ అంటూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయాలన్నారు. 30 సంవత్సరాల వర్గీకరణ సుదీర్ఘ పోరాటానికి న్యాయం జరిగిందని కొంతమంది స్వార్థపరులు వర్గీకరణను వ్యతిరేకించినప్పటికీ ఎస్సీ ఉప కులాల్లోని అసమానతులు ను గుర్తించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ చంద్ర సూట్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రధాన న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం అనుకూల తీర్పునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు నందిపోగు వెంగళరావు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు స్వర్ణ కొండయ్య మాదిగ, నాయకులు గోసాల కొండలరావు మాదిగ పిలుపునిచ్చారు.

రాపూరు ఎంపిడిఓ గంగయ్య కు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర- రాపూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పని చెస్తూ బదిలిపై వెళుతున్న గంగ య్యకు మండల అన్ని శాఖల అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిదు లు,మండల తెలుగు దేశం, జనసేన, బిజెపి, వైఎస్ ఆర్ సిపి,మండల నా యకులు,స్థానిక నాయకులు ,పంచా యతీ, సచివాలయ సిబ్బంది ఎంపి డిఓ గంగ య్య కు ఆత్మీయతతో శాలువాల తో, పుష్పగుచ్చాలు అం ద జెసి తమ ఆత్మీయతతోగంగయ్య కు వీడ్కోలు పలికారు.

రాష్ట్రస్థాయి ఒంగోలు జాతిఎద్దుల బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం మంగమూరులో శ్రీ పోతురాజుసహిత పోలేరమ్మతల్లి గ్రామోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒంగోలుజాతిఎద్దుల బండలాగుడు పోటీలను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించాడు. స్థానిక తెలుగుదేశం నాయకులు ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లికార్జున ఆధ్వర్యంలోనిర్వహించిన పోటీలలో ఎమ్మెల్యే పాల్గొని ప్రేక్షకులను ఉత్సాహపరిచాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ, గ్రామంలో రైతులు ప్రజలందరితోకలిసి పండుగ వాతావరణంలో ఇలాంటి పోటీలునిర్వహించడంచాలా ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరంఆయన గ్రామదేవత పోలేరమ్మ నిదర్శించుకున్నాడు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ మాలె పాటి నాగేశ్వరరావు కావలిపట్టణ బిజెపిఅధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం స్థానికతెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆజాదికా అమృత మహోత్సవ ర్యాలీలో సబ్ కలెక్టర్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సహకార శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులతో సోమవారం కందుకూరులో ర్యాలీ నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ కుమారి జీ.విద్యాధరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు కొనసాగినది. ర్యాలీ దారి పొడవునా విద్యార్థులు, విద్యార్థినుల "హర్ ఘర్ తిరంగా" నినాదంతో దద్దరిల్లింది. విభాగేయ సహకార అధికారి కె.రావిచంద్రా రెడ్డి, ఉప విభాగేయ సహకార అధికారి కె.వి.సుబ్బారావు, ఇతర సహకార సిబ్బంది, ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తి, వారి సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్లు వి.బ్రహ్మయ్య మరియు కె.లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, పిడిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికుల నిరసన

విశాలాంధ్ర- బిట్రగుంట: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంటలో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రైల్వే కార్మికులు పలు డిమాండ్ల సాధనకై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 నెలల నుండి డి ఎ బకాయిలు విడుదల చేయాలని ఎన్ పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని 8వ వేతన సంఘం ద్వారా వేతన సవరణ చేయాలని మహిళా ఉద్యోగులను ట్రాక్ మ్యాన్ రన్నింగ్ డిపార్ట్మెంట్ల నుండి ఇతర శాఖలకు బదిలీ చేయడం వంటి 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశామన్నారు పై కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ చైర్మన్ మద్దిబోయిన శేఖర్, కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, మైఖేల్, మధు రఘు, శ్రీహరి, క్రాంతి తదితరులుపాల్గొన్నారు.

బెల్ట్ షాపులు తొలగించండి మహాప్రభో....?

పోలీసులను వేడుకుంటున్న మహిళలు

విశాలాంధ్ర-వరికుంటపాడు : వరికుంటపాడు మండలం విరువూరు గ్రామంలో నిర్వహిస్తున్న నాలుగు అక్రమ (అక్రమ మద్యం) బెల్ట్ షాపుల వల్ల మందుబాబులు సాయంత్రానికల్లా మత్తుతో చిందులేస్తూ వివాదాలకు కారణమవుతున్నారని గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున మండల కేంద్రం వరికుంటపాడులోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సబ్ ఇన్స్పెక్టర్ కె.తిరుపతయ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ బెల్ట్ షాపుల వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని, ముఖ్యంగా యువకులు మద్యానికి మత్తు పదార్థాలకు ఆకర్షితులై ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరికుంట పాడు ఎస్సై మాట్లాడుతూ బెల్ట్ షాపులపై నిఘా పెంచి అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికడతామని అన్నారు.

ఘనంగా రంగనాథన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -అనంతసాగరం : మండల కేంద్రమైన అనంత సాగరం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక టీజేఎన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ భారతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు, గణిత శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత షియాలి రామామృత రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని బట్రెడ్డి లక్ష్మీప్రసన్న తో కలసి పూలమాలవేసి స్మరించుకున్నారు. అనంతరం గ్రంథ బాండా గారి దివానపు నారాయణరావు రంగనాథన్ గారి జీవిత విశేషాలను, గ్రంథాలయ వర్గీకరణలో ఆయన చేసిన కృషి, సేవలను, గ్రంథాలయ శాస్త్ర రచనలో పొందుపరచిన గ్రంథాలయ పంచ సూత్రాలను గురించి వివరించారు. అనంతరం రంగనాథన్ జయంతిని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం గా జరుపుకుంటారని, ఉత్తమ సేవలందించిన గ్రంథ పాలకులను, సత్కరించుకుంటారని తెలియజేశారు. తన జీవితాన్ని గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి అంకితం చేసిన ధన్యజీవి రంగనాథ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర -మనుబోలు: సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులకు మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశీలకు రాజేశ్వరి పాల్గొన్నారు. నిధుల వినియోగం పారిశుద్ధ్య నిర్వహణ వీధి దీపాల నిర్వహణ అనే అంశాలపై మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ మూడు అంశాల మీద సర్పంచి కార్యదర్శులకు అవగాహన కల్పించారు. నిధులను ఏ విధంగా వినియోగించుకోవాలి అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ఏది దీపాలు ఏర్పాటు మరమ్మతులు రైతుల వాటిపై దృష్టి పెట్టాలి అని పి ఓ ఆర్ డి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

గిరిజనల సమస్యలు వెంటనే పరిష్కరించండి :యానాదుల సంక్షేమ సంఘం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను గ్రీవెన్స్‌లో కలిసి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ బి ఎల్ శేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం లో అనేక వాగ్దానాలు చేసినపాలకులు ఇప్పటివరకు కళాశాలలో చదివే విద్యార్థులకు విద్యా దీవెన లేనందు వలన రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలువేలాదిమంది గిరిజనులు కాలేజీకి 2023- 24 సంవత్సరానికి సంబంధించి ఫీజులు మొత్తం చెల్లిస్తేనే కాలేజీకి రావాలని లేదంటే మానుకోవాలని చెప్పారన్నారు. దాని ఫలితంగా జిల్లాలో అనేకమంది గిరిజన విద్యార్థులు ఫీజులుచెల్లించలేక కాలేజీలు మానేస్తున్నారని ఉన్నట్టుండి ఒక్కసారిగా తక్కువ వ్యవధిలో ఎక్కువ మొత్తం కట్టమంటే ఎలా కట్టాలని కలెక్టర్కి వినతి పత్రం సమర్పించడంజరిగింది. అలాగేనెల్లూరు రూరల్మండలంమంగళ దిబ్బగిరిజనకాలనీకిసంబంధించినస్మశానంసర్వేనంబర్ 411 /1లోఅనేక సంవత్సరాల క్రితం ఎకరా20 సెంట్లు స్మశాన వాటిక కేటాయిస్తేఅందులో ఎడ్లబండ్లతోమట్టిని ఎత్తేసి అమ్మేసుకుని చుట్టుపక్కల రైతులు ఆక్రమించుకుంటున్నారని దానికిహద్దులు ఏర్పాటుచేసికంచనాటాలని విన్నవించడంజరిగింది.జగనన్న పక్కా గృహాల అపార్ట్మెంట్స్‌లో పారిశుద్ధ్య కార్మికులు రాక మంచినీటి పంపింగ్ ఆపరేటరు లేకఎక్కడచెత్త అక్కడేపేరుకుపోయిందని తాగేందుకు మంచినీరు కూడాసకాలంలో అందడం లేదనికలెక్టర్కి విన్నవించగా సంబంధిత అధికారులకు తెలిపి యుద్ధప్రాతికపై సమస్యనుపరిష్కరించేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలోమాణిక్యాలనాగరాజు, నందినారాయణ,లోకేష్ పాల్గొన్నారు.

ఒకరుగా మరణించి.. నలుగురుగా జీవించి..

(నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం)

విశాలాంధ్ర - కొండాపురం : ఒకరుగా మరణించి నలుగురుగా జీవించడం అవయవ దాతలకు మాత్రమే సాధ్యం. నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం. ఈ సందర్భంగా అవయవ దాత, సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి ఈ విధంగా తెలియజేస్తున్నారు. మానవునిగా జన్మించడం మహద్భాగ్యం. మరణించినా అవయవ దాతగా జీవించడం మహత్కార్యం. రోడ్డు ప్రమాదాలు, బ్రెయిన్ డెత్ సంభవించినప్పుడు అవయవ దానం చేసే వీలుంది. ఒక వ్యక్తి అవయవదానంతో గరిష్ఠంగా 8 మంది ప్రాణాలు కాపాడవచ్చు. బ్రెయిన్ డెత్ అయిన వ్యక్తి నుంచి గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, కంటి కార్నియా, పాంక్రియాస్ పనికొచ్చే అవయవాలు.

ఎముక కణజాలం, చర్మ కణజాలం మొదలైనవి కూడా సేకరించి అవసరమైన వారికి ఉపయోగించి వారి జీవిత కాలాన్ని పొడిగించవచ్చు. అవయవదానంపై సమాజంలో అనేక అపోహలు, భయాలు ఉన్నాయి. ఇవి తొలగిపోవాలి. ప్రభుత్వ రంగ సంస్థ జీవన్ దాన్, మోహన్ ఫౌండేషన్ అవయవదానంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నాయి. అవయవ దానం కోసం ఎదురుచూస్తున్న రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఆశించినంతమంది అవయవదానానికి ముందుకు రావడం లేదు. అవయవదానాన్ని ప్రోత్సహించేందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక ప్రోత్సాహాలను ప్రకటించింది. అవయవ దాతల కుటుంబానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం, ఆసుపత్రి నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా కల్పిస్తారు. శాలువా, ప్రశంసాపత్రం, పుష్పగుచ్ఛం అందజేస్తారు. అలాగే అంత్యక్రియలలో కలెక్టర్ లేదా ఆ స్థాయి ఉన్నత అధికారి పాల్గొనాలని ఉత్తర్వులు ఇవ్వడం అభినందనీయం. ఈ చర్య అవయవదాతలను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

పదిలో ఉత్తమ ఫలితాల విద్యార్థులకు బహుమతులు- శ్రీకి రెడ్డి

విశాలాంధ్ర:రాపూరు:రాపూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల లో 2023-24 సంవత్సరానికి గాను పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సోమవారం శ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధమ స్థానం సాధించిన మోడిబోయిన మ హేష్ కు 10 వేలు, ద్వితీయ స్థానం పొందిన గజ్జల శ్రావణ్ కు 5 వేలు వేల రూపాయలు, అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో మొద టి స్థానం సాధించిన ఆవుల అర్చన కు 10 వేలు, రెండవ బహుమతి పొందిన పఠాన్ జాస్మిన్ కి 5 వేల రూపాయలు బహుమతులుగా అం దచేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తమ బాబాయి శ్రీకిరెడ్డి శంకర్ రెడ్డిఅబ్దుల్ హఫీజ్, మునిప్రసాద్, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బాలసు బ్రహ్మణ్యం, లీలాకుమార్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పునః పరిశీలించి సవరణ చేయాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పునః పరిశీలించి సవరణ చేయాలని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య కోరారు. స్థానిక వి ఆర్ సి సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ఆ మహానాడు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఓ మాల మేలుకో.. నీ మనుగడ తెలుసుకోనంటూ నినాదంతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ వెంకయ్య మాట్లాడుతూ 2004లో సుప్రీంకోర్టు ఐదు మంది జడ్జిలు వర్గీకరణను, వ్యతిరేకించారని తెలిపారు. ప్రస్తుతం మోడీ ఆధ్వర్యంలో ఏడు మంది సుప్రీంకోర్టు జడ్జిలతో చేసిన వర్గీకరణను, ఏడు మందిలో ఒకరు వ్యతిరేకించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణను పునః పరిశీలించి సవరించడం లేదా నిలిపివేయడం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యేసు నాయుడు, బల్లి వెంకయ్య, మహిళా నాయకులు పద్మమ్మ, సుజాత, విజయ నిర్మల పాల్గొన్నారు.

పోలీసుల అదుపులోనే లారీ : తహశిల్దార్

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని కొండాయిపాలెం వివాదాస్పద భూముల నుంచి అక్రమంగా జామాయిల్ కర్ర తరలిస్తున్న లారీ పోలీసుల అదుపులో ఉందని తాసిల్దార్ ఎం సుభద్ర తెలిపారు సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాటాడుతూ కొండాయపాలెం సమీపంలోని సర్వే నెంబర్ 1284 వివాదాస్పద భూమిలోని జామాయిల్ కర్ర ను తరలిస్తున్న లారీని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం విధితమే ఈ నేపథ్యంలో పలు పత్రికల్లో లారీ మాయం అనే వార్తకు స్పందించిన ఆమె పోలీసుల ఆధీనంలోనే లారీ ఉందని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు పట్టా భూములలో అయినా జామాయిల్ కర్ర ఆ భూ యజమాని కొట్టాలన్న తాసిల్దార్ అనుమతి కావాలని తెలిపారు.

విజయవంతమైనమాదిగలవిజయోత్సవసభ-గోవిందురంగయ్య

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాదిగల విజయోత్సవ సభ విజయవంతం అయింది. రాపూరు మండలంలోని పలు గ్రామాల నుంచి రాపూరు పట్ట ణం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందరంగయ్య తెలియజేసారు.ఈ సమావేశంలో బిజెపి వేంకటగిరి నియోజకవర్గ ఇంచార్జీ ఎస్ఎస్ఆర్ నాయుడు, బిజెపి, జనసేన,నాయకులు పాల్గొన్న సమా వేశంలో గోవిందు రంగయ్య మాదిగ సభను ఉద్దేశించి మాట్లాడారు. 30 సంవత్సరాల మాదిగల పోరాటం ఎస్సీ వర్గీకరణ అయినా మాదిగల శిరకాల కోరిక ఆకాంక్ష ఆగస్టు ఒకటిన నెరవేరిందన్నారు. ఎస్సీ వర్గీకరణలో పోరాటంలో అమరుల వీరులందరికీ ఉద్యమ నమస్సుమాంజలి అర్పించారు.చంద్ర బాబు అరెస్టు సమయంలో మొదటిసారిగా రోడ్డు మీదకు వచ్చి టిడిపి జనసేన కలిసి పోటీ చేస్తాయని ప్రకటించిన ధైర్యశాలి అని తెలియ జెసారు. మాట్లాడుతూ. నాకు రాజకీయ గురువులు ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆయన చూసే నేను రాజ కీయాలు నేర్చుకున్నానునని, నేను వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి అయిన తర్వాత. బిజెపి వెంకటగిరి నియోజ కవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, కలవాయి మండల అధ్యక్షులు, రాపూరు మండల అధ్యక్షులు, వెంకటగిరి పట్టణ అధ్యక్షులు ఎక్కువగానే మాదిగలకే ఇచ్చారన్నారు. అనంతరం ఎస్ఎస్ఆర్నాయుడు కి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య ఘనంగా శాలువాగప్పి సత్కరించారు.ఈకార్యక్ర మంలో జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెం ట్ చిగురుపాటిప్రసన్న,రాపూరు మండల కోఅప్షన్ సభ్యులు సయ్యు ద్ సయీద్, మహిళఅధ్యక్షురాలు కూని పోగు సంపూర్ణమ్మ, జనసేన మండల వీర మహిళ కొండాపురం కస్తూరి,జనసేన పొట్టేళ్ళ పెంచల స్వామి, బిజెపి రాపూరు మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య,శీనయ్య, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసంబద్ధ జీవో 117ను వెంటనే రద్దు చేయాలి-ఫ్యాప్టో

విశాలాంధ్ర -రాపూరు : అసంబద్ధ జీవో 117 ను తక్షణమే రద్దు చేసి ఆ తర్వాతే వర్క్ అడ్జస్ట్మెంట్ జరపాలని రాపూరు మండల ఫ్యాప్టో తరపు న మండల విద్యాశాఖ అధికారులు గుండవోలు శ్రీనివాసులు,షేక్ జిలాని భాషలకు వినతిపత్రం అందజేశారు. అసంభంద్ధమైన జీవో 117ను రద్దు చేయాలని, జీవో 53ను అనుసరించి ఉపాధ్యాయుల హేతు బద్ధీకరణ జరపాలని రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు సోమవారం ఈ మేరకు విన తిపత్రం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో రాపూరు మండల ఫ్యాప్టో నాయకులు ఎస్.డి.అక్రమ్ రాపూరు శ్రీనివాసులు, బాలప్రసాద్, షేక్.ఎం గౌస్ మొహిద్దిన్, నైముద్దీన్, వర్క్ అడ్జెస్ట్‌మెంట్ అవుతున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారం..అసాంఘిక కార్యక్రమాలపై పోలీసుల కన్నెర్ర

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సర్వేపల్లిలో అసాంఘిక కార్యకలాపాలపై వరుసదాడులతో కాకాణి హడల్ ఎత్తిపోతున్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో వరుస దాడులతో హడలెత్తిస్తున్న పోలీసులు. మొన్నటి వరకు నెలమామూళ్లు దండుకుని అసాంఘిక కార్యకలాపాలను కాకాణిగోవర్ధన్రెడ్డి ప్రోత్సాహించారు. సొంతూరు పక్కనే ఆయన బంధువుల ఏలుబడిలోని మరుపూరులోఇన్నాళ్లుగుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న అసాంఘిక కార్యకలాపాలగుట్టు రట్టయ్యింది. గొలగమూడి, కసుమూరు పుణ్యక్షేత్రాలతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా ఎలాంటి అనైతిక కార్యకలాపాలు జరగకూడదని డీఎస్పీ, సీఐ, ఎస్సైలకు సోమిరెడ్డి స్పష్టం చేశారు. కాగా సోమిరెడ్డి పూర్తిస్వేచ్ఛతో ముందుకు సాగుతున్న పోలీసుల దూకుడు కారణంగా కాకాణి వర్గీయులు తోకముడిచి పారిపోతున్నారు.

స్వామి వివేకానంద యువతీ యువకులకు స్ఫూర్తి- కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : యువతీయువకులస్ఫూర్తి ప్రదాతస్వామి వివేకా నందుల వారని, వారి జీవితం అన్ని తరాల వారికి అనుసరణీయమని జిల్లాకలెక్టర్ ఒ.ఆనంద్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానందుల చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇతర అధికారులతో కలసి ఘనంగా నివాళి అర్పించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రభోదాలు నిత్యనూతనమని అన్నితరాలవారికి, అన్ని వయసుల వారికి అనుసరణీయమన్నారు. ముఖ్యంగా యువతకు సానుకూల దృక్పథం అవసరమని, త్రికరణశుద్ధిగా నమ్మి కృషి చేస్తే సాధించాల్సినలక్ష్యాన్ని చేరుకోవచ్చుననే వివేకానందుల జీవితపాఠం అందరికీ ఆదర్శనీయమన్నారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్య తేజ,అడిషనల్ ఎస్పీ సౌజన్య, డిఆర్ఓ లవన్న, జిల్లా బీసీసంక్షేమ అధికారి వెంకటయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రచయితల సంఘంచే విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :స్వతంత్రదినోత్సవ సందర్భంగా నెల్లూరుజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఉపన్యాస పోటీలు వ్యాసరచన పోటీలు పాటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో ్లగెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు14వతేదీన బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. నెల్లూరు జిల్లా రచయితల సంఘం కార్యనిర్వాకసభ్యులు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో ఆనాటిదేశభక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భారతి అరుణసందడి ఎస్కె నస్మా తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ ఫ్రీ ఇండియాపై ఎంపీడీవో సిబ్బంది ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పరిపాలన అధికారి మస్తాన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది 'డ్రగ్ ఫ్రీ ఇండియా' పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత యొక్క శక్తి ఒక ముఖ్యమైన పాత్ర కలిగి ఉంటుందని అందువల్ల డ్రగ్ ఫ్రీ ఇండియా ప్రచారంలో గరిష్ట సంఖ్య యువత చేరడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయం టైపిస్టు శశికళాధర్ శర్మ, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమణ రావు, కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్లు చంద్రమౌళి శర్మ, జాకీర్, మండల కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలి - బిషప్ ఎండి ప్రకాశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో నెల్లూరులో క్రైస్తవుల శాంతియుత ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా బిషప్ఎం.డి ప్రకాశంమాట్లాడుతూ మతం పేరిట దళిత క్రైస్తవులకు సంక్షేమం, రక్షణ, ఉపాధి అవకా శాలను అడ్డుకోవడం భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అయిన మత స్వేచ్ఛ హక్కును హరిస్తుందన్నారు. 1950 అడ్డదారిన వచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్లోని పేరా3రాజ్యాంగఉల్లంఘనేనని, పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యంగా ఉండాలన్నారు.దళిత క్రైస్తవ మహాసభ అధ్యక్షులుడాక్టర్ ఎలిషా కుమార్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకుఎస్సి హోదా విషయంపై జస్టిస్ రంగనాథ్ కమిషన్ అమలు చేయాలని, కులానిక 'మతానికి సంబంధంలేదని క్రైస్తవ ముస్లిం మతం పేరిట దళితులను అవకాశాలకు దూరం చేయటం అన్యాయం అన్నారు. జస్టిస్బాలకృష్ణ కమిషన్తో కాలయాపనసరికాదన్నారు. హిందూ మతంలాగే క్రైస్తవ ముస్లింమతాలలోకూడావివక్షతఉందన్నదినగ్నసత్యంఅన్నారువిఆర్ కాలేజ్గ్రౌండ్స్నుండిప్రారంభమైన క్రైస్తవులర్యాలీడాక్టర్బి.ఆర్ అంబేద్కర్కి పూలమాలలు వేసి అనంతరం ప్రదర్శనగా కలెక్టరేట్చేరుకోవడం జరిగినది.ప్రతినిధిబృందం జిల్లా కలెక్టర్ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో కతోలిక గురువులు, పాస్టర్లు, మఠవాసులు, క్రైస్తవ సంఘ నాయకులు ర్యాలీలో నినాదాలతో నినదించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవనేతలు ఫాదర్వరప్రసాద్,వీజీ ఇన్నయ్య, ప్రిన్సిపాల్ యేసురాజ్యం, ఏసు రత్నం. డా.ఊరందూరు సురేంద్రబాబు, రాజశేఖర్, సతీష్, రెవ డేవిడ్ దయాసాగర్, గడ్డంహనోక్, హృదయకుమార్ పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించండి : కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్య తేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 6, టౌన్ ప్లానింగ్ - 6, పబ్లిక్ హెల్త్ - 1, హౌసింగ్ - 8, మొత్తం - 21 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురించి మాట్లాడే హక్కు జగన్, కాకాణీకి లేదు

విశాలాంధ్ర -మనుబోలు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్ రెడ్డికి, కాకాని గోవర్ధన్ రెడ్డికి లేదని రాష్ట్ర నాయకులు రాయపాటి కిరణ్ కుమార్ ఖండించారు.సోమవార ఆయన మనుబోలు అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో దళితులపై తీవ్రంగా దాడులు చేసి ఎందరో మృతికి కారణం అయ్యారని ,ఆయన ఇంకా ముఖ్యమంత్రి నేనే అపోహలో ఉన్నారని విమర్శించారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలో కాకాని ఇంకా మంత్రినని అపోలో ఉన్నారని విమర్శించారు. ఇసుక, గ్రావెల్ ,మట్టి అరాచకాలు సృష్టించింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని విమర్శించారు. అంబేద్కర్ గురించి మాట్లాడే సాక్షి మీడియా ఎంత దుష్ట ప్రచారం చేసిన ఒరిగేదేమీ లేదన్నారు. ఎస్సి ఎస్టీ వేలకోట్ల నిధులు మింగేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ఇదేనన్నారు. జగన్మోహన్ రెడ్డి టీము శృతి వనం పై చేస్తున్న ఆరోపణలు అసత్యమని తెలిపారు. బల్ల హరి మాట్లాడుతూ జాతీయ నేత అంబేద్కర్ విగ్రహం పై సాక్షి మీడియా ఆరోపణలు అవాస్తవం అన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున తాము జగన్ కాకాని విమర్శలను ఖండిస్తున్నాం అన్నారు. వైసిపి రాష్ట్ర నాయకులు ఎస్సి ఎస్టీల మీద అతి ప్రేమ వలక వస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల రామిరెడ్డి సాని వెంకటరమణయ్య దండు శేఖర్ రెడ్డి, ఉడత విజయ్ యాదవ్, కలికి రమేష్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, అంకయ్య గౌడ్,చెలగిరి ప్రసాద్, శివుడు రాజా, వీర ప్రతాప్, భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డీప్ బోర్లను తొలగించి రైతుల పంటలను రక్షించండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : దీపు బోర్లు వేసి అక్రమంగా ఆక్వా సాగు చేస్తున్న బోర్లను తొలగించి రైతులు వేసిన పంటలను పంట భూములను కాపాడాలంటూ ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ బాలకృష్ణారెడ్డికి దినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి తిరుపతి పార్లమెంటు నాయకులు కాకటూరు రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోహన్ బాబు, జనసేన సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఆక్వా చెరువులను సాగు చేసేందుకే కొందరు రైతులు లోతుబుర్లు వేసి ఉప్పు నీటిని తీసి దాంతో ఆక్వా సాగు చేస్తున్నారన్నారు. సాగుచేసిన వృధా నీటిని సాగునీటి కాలువలోకి వదిలేస్తున్నారని అందువల్ల రైతులు వేసిన పంటలు దిగుబడి తగ్గుతోందని, పంట భూముల సైతం చౌడు భూములుగా మారిపోతున్నాయని అందువల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెడతా పోలూరు చెరువు, ముత్తుకూరు ఒకటి రెండు చెరువులు, కుమ్మర మిట్ట చెరువు , మామిడిపూడి చెరువు, లు కాలుష్యానికి గురై అందులో కనీసం చేపలు కూడా పెరగకపోవడంతో మసికారుల జీవనోపాధి కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. దీపు బోర్లు తొలగించి రైతులకు న్యాయం చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. అయితే వారం రోజుల్లో గా ఈ సమస్యపై పరిష్కారం కనుక్కుంటామని తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. వారం తర్వాత సమస్య పరిష్కారం కాకపోతే తాము రిలే దీక్షలు సైతం చేసేందుకు సిద్ధంగా ఉంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, హేమంత్ రెడ్డి, కోటారెడ్డి , దండు శీను, షఫీ ఉల్లా, మామిడిపూడి, పిడత పోలూరు, ముత్తుకూరు, తాళ్ల పూడి తాళ్లపూడి, పంట పాలెం కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332